www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా..

మంగళవారం 06-10-2026

RNI No : TGTEL/25/A1676

సంపుటి : 02 | సంచిక : 84 | పేజీలు : 12 | వెల : 5/-

తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ CMD

## ప్రశ్నించే మహిళలను చూసి అమిత్‌షా ఎందుకు భయపడుతున్నారు

- మహిళలను అణచివేసే ధోరణి ఢిల్లీలో స్పష్టంగా కనిపిస్తోంది
- కెమెరాలు లాక్కోవడంతో పాటు వారిని ఈడ్చుకెళ్లడం ఏంటి?
- బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ



2లో

## భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

### స్విస్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్



- గ్లోబల్ గవర్నెన్స్, సాంకేతిక రంగాలలో కూడా న్యూఢిల్లీ కీలక పాత్ర పోషిస్తుంది
- ఏఐ, వాణిజ్యంలో కలిసి పనిచేస్తాం
- ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026' గొప్ప విజయాన్ని సాధించిందని ప్రశంసలు
- 2027 లో జెనీవాలో నిర్వహించే గ్లోబల్ ఏఐ సమిట్‌కు భారత్ భాగస్వామ్యాన్ని కోరిన స్విట్జర్లాండ్ ప్రెసిడెంట్ గైపార్మెలిన్

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** అంతర్జాతీయ దౌత్య రంగంలో భారత్ అత్యంత కీలకమైన శక్తిగా ఎదుగుతోందని స్విట్జర్లాండ్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్ ప్రశంసించారు. గ్లోబల్ గవర్నెన్స్, సాంకేతిక రంగాలలో కూడా న్యూఢిల్లీ కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు 3 రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఢిల్లీ విచ్చేసిన ఆయన, ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన అనంతరం ఉమ్మడి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రపంచం ఒకవైపు రాజకీయంగా, భౌగోళికంగా విభజనకు గురవుతున్న తరుణంలో భారత్ వంటి దేశాలతో భాగస్వామ్యం అత్యంత కీలకం అని మాట్లాడారు. ఏ అంతర్జాతీయ వేదిక అయినా భారత్ చర్చలు, సహకారానికి ఇస్తున్న ప్రాధాన్యాన్ని కూడా తాము అనుసరిస్తామని తెలిపారు. గ్లోబల్ టెక్నాలజీ చర్చల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యాన్ని పెంచడంలోనూ భారత్ అసాధారణ నాయకత్వ పటిమను ప్రదర్శించిందని పార్మెలిన్ అన్నారు. ఈ క్రమంలోనే 2026 ఫిబ్రవరిలో న్యూఢిల్లీ వేదికగా భారత్ నిర్వహించిన 'ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026' గొప్ప విజయాన్ని సాధించిందని ప్రశంసలు కురిపించారు. దీనికి 88 దేశాలు, ఇతర అంతర్జాతీయ సంస్థలు ఆమోదించాయని ఆయన గుర్తు చేశారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించే ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ విధానం ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సాంకేతిక ప్రయోజనాలు కొన్ని దేశాలు, సంస్థలకే పరిమితం కాకుండా ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు చేరేలా భాగస్వామ్యం కల్పించడానికి, ఏఐ పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వడానికి స్విట్జర్లాండ్ కృషి చేస్తుందన్నారు. 2027 జూన్‌లో జెనీవాలో స్విట్జర్లాండ్ నిర్వహించబోయే తదుపరి గ్లోబల్ ఏఐ సమిట్‌కు భారత్‌ను కీలక భాగస్వామిగా పరిగణిస్తున్నట్లు పార్మెలిన్ పేర్కొన్నారు. ఇక్కడ ఆమోదించిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్' మార్గదర్శకాల ఆధారంగానే తాము కూడా ముందుకు సాగుతామని వెల్లడించారు.

2లో

## బోగస్ ఫారం-7 సమర్పిస్తే కఠిన చర్యలు తీసుకోండి

**ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే చట్ట ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీఈవో సుదర్శన్‌రెడ్డి**

**విశ్వంభర, హైదరాబాద్:** ఓట్లను తొలగించేందుకు బోగస్ ఫారం -7 పత్రాలు సమర్పిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ముందే ప్రింట్ చేసిన ఫారం- 7లు భారీగా సమర్పిస్తున్నట్లు సమాచారం అందుతోందని సీఈవో తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే చట్ట ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనర్హులకు ఓటు ఉన్నట్లయితే అభ్యంతరం వ్యక్తం చేస్తూ తొలగించాలని కోరుతూ ఫారం- 7 సమర్పించాల్సి ఉంటుంది. అయితే హైదరాబాద్‌లోని ముషీరాబాద్, గోషామహల్, చంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో కొందరి ఓటు తొలగించేందుకు భారీగా బోగస్ ఫారం-7లు సమర్పిస్తున్నారని ఇటీవల సీఈవోకు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. దీంతో అప్రమత్తమైన సీఈవో కార్యాలయం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఫారం-7లపై క్షుణ్ణంగా విచారణ జరిపిన తర్వాతే ఓటు తొలగించాలని స్పష్టం చేసింది. ఫారం 7తో పాటు కొత్త ఓటు కోసం ఫారం 6, ఇతర దరఖాస్తుల్లోనూ ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం, డిక్లరేషన్ ఇస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని సీఈవో స్పష్టం చేశారు. మరోవైపు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు బుధవారంతో ముగియనుంది.



## సింగరేణిని కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తోంది

- డిపెండెంట్ ఉద్యోగాలు ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదు. కార్మికుల హక్కు
- రెండు నెలల్లో సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- లేకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా
- మెడికల్ బోర్డుకు అప్లయ్ చేసుకున్న వారి వారసులందరికీ ఉద్యోగాలివ్వాలి
- సింగరేణి లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలి
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

2లో



విశ్వంభర, హైదరాబాద్ :రెండు నెలల్లోకా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుంటే హైదరాబాద్ లోని సింగరేణి భవన్ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులను అన్ ఫిట్ చేయడంతో పాటు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హెచ్ఎంఎస్, తెలంగాణ రక్షణ సేన నాయకులతో కలిసి సోమవారం లక్డీకాపూల్ లోని సింగరేణి భవన్ ను ముట్టడించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ నేత కోదండ రెడ్డిని విచారించిన సిట్



**విశ్వంభర, హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత కోదండ రెడ్డినిసిట్ అధికారులు విచారించారు. ఆయన కార్యాలయానికే వెళ్లి, దాదాపు 40 నిమిషాలకుపైగా వివిధ అంశాలపై ప్రశ్నించి, స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌వ్యవహారంలోఆయనపేరు వెలుగులోకి రావడంతో ఇటీవల సిట్ అధికారులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. 2023 ఎన్నికల సమయంలో ఆయన ఫోన్ కొన్ని నెలలు ట్యాప్ అయినట్లు గుర్తించారు.

## ఎల్బీనగర్ ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయండి



- 5 రోప్‌వే ప్రాజెక్టులకు అనుమతివ్వాలి
- గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు డీపీఆర్ వేగవంతం చేయాలి
- నితిన్‌గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి
- కేంద్రమంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేకంగా భేటీ

2లో

**విశ్వంభర, ఢిల్లీ:** తెలంగాణ కీలకమౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంతో పాటు హైదరాబాద్?లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేలా పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం అందించాలని ఆయన కోరారు. గుజరాత్‌లో స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న 'చింతన్‌శివిర్' -2026 కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గడ్కరీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

**ఎల్బీనగర్ ఎలివేటెడ్ కారిడార్ మంజురు చేయండి..**

ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ వెంటనే మంజూరు చేయాలని కేంద్రమంత్రి గడ్కరీకి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్-65, 6ం2 లేన్ల విస్తరణ, ఆర్ఆర్ఆర్ ఉత్తర-దక్షిణ భాగాలు, హైదరాబాద్-అమరావతి ఎక్స్‌ప్రెస్‌వే అంశాలపై చర్చించారు. హైదరాబాద్-శ్రీశైలం ఎన్‌హెచ్ -765పై ఎలివేటెడ్ కారిడార్ కోసం విజ్ఞప్తి చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 6 కి.మి మేర డబుల్ డెక్కర్ విధానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## చట్టం ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలి

**న్యాయంలో మానవీయ కోణం కీలకం**

**సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు**



2లో

## వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు

**అధికారులకు మంత్రి దామోదర కీలక ఆదేశాలు**



2లో

## క్రిమినల్స్ గుండెల్లో భయం పుట్టించాలి

'మహిళల భద్రతకు సంబంధించిన చర్యలు పేపర్లకే పరిమితం కాకూడదు

మేం సురక్షితంగా ఉన్నామని ప్రతి మహిళా భావించేలా మన చర్యలు ఉండాలి

మహిళలు రోడ్లపై, మెట్రోలో స్వేచ్ఛగా, భద్రంగా తిరిగే పరిస్థితులు కల్పించాలి

అత్యాచార ఘటనలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు



2లో

## సింగరేణి కార్మికులకు రూ.1,10,250 చొప్పున బోనస్: కేంద్ర మంత్రికిషన్‌రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** దసరా, దీపావళి పండగల కానుకగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. దేశానికి వెలుగులు పంచేందుకు పగలు, రాత్రి కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని 'ఎక్స్' వేదికగా కొనియాడారు. సింగరేణి అనేది బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమేకాదని.. తెలంగాణరాష్ట్రానికి కొంగు బంగారమన్నారు. లక్షలాది కుటుంబాలకు జీవనాధారమని కొనియాడారు. "రాష్ట్ర, దేశ అభివృద్ధిలో సింగరేణి కీలక భాగస్వామి. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, భవిష్యత్తు కోసం సింగరేణి యాజమాన్యం పనిచేయాలి. ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా బొగ్గు ఉత్పత్తిని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. దేశ ప్రగతిలో, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి మరింత కీలకపాత్ర పోషించాలి. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ సంస్థకు ఇవ్వాల్సిన రూ.60 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలి. కార్మికులకు, ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులకు దసరా, దీపావళి పండగల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని కిషన్‌రెడ్డి తెలిపారు.